News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :161 | ఖమ్మం | ఆదివారం, జూలై 19, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బారత అంతరిక్ష రంగంలో
# కొత్త అధ్యాయం

### 'విక్రమ్-1' తొలి ప్రయోగం విజయవంతం

- దేశ తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌తో చరిత్ర సృష్టించిన స్కైరూట్
- 35 నిమిషాల ఆలస్యానంతరం నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 450 కిలోమీటర్ల కక్ష్యలో ఆరు పేలోడ్ల విజయవంత ప్రవేశం
- స్కైరూట్ బృందానికి ప్రదాని మోదీ సహా పలువురి అబినందనలు

4




బారత అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ తొలి ప్రయోగంలోనే విజయవంతమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12.05 గంటలకు నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్, ఆరు పేలోడ్లను సుమారు 450 కిలోమీటర్ల ఎత్తులోని భూ దిగువ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. దీంతో ప్రైవేటు సంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ ద్వారా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపిన దేశాల సరసన భారత్ నిలిచింది.
*- శ్రీహరికోట, జూలై 18*

## ఫాల్కన్ గ్రూప్ సీఎండీ అమర్‌దీప్ అరెస్ట్

- 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు..చర్లపల్లికి తరలింపు

2

ఫాల్కన్ గ్రూప్ మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫాల్కన్ సీఎండీ అమర్‌దీప్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని తీహార్ జైలు నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చి అమర్‌దీప్ అరెస్ట్‌ను చూపించారు అధికారులు.






- ప్రజల ప్రాణాలతో చెలగామడితే చర్యలు
- ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం
- ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం
- సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు
- వాటి స్వచ్ఛతపైనా ఇకనుంచి పరిశీలిన
- అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన

ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

# ఆహార కల్తీపై ఉక్కుపాదం

2

### కల్తీదారులపై కఠిన చట్టం తీసుకొస్తాం

రాష్ట్రంలో ఆహార పదార్థాలు, ఔషధాల కల్తీని పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం అత్యంత పటిష్టమైన, కఠినమైన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కల్తీలకు పాల్పడే వారిపై ఇకనుంచి ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్తీల నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
*- హైదరాబాద్, జూలై 18*



- వేల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లతో కులకుతున్న నేతలు
- నేనున్నంత వరకు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల
- నిరుద్యోగులను మోసం చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు
- అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో సీఎం రేవంత్

# నేనున్నంత వరకు బీఆర్ఎస్‌ను అధికారంలోకి రానివ్వను

2

- దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ
- అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కేసీఆర్

## ఆస్పత్రికి వాంగ్‌చుక్ తరలింపు



- హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం
- 21 రోజుల దీక్షతో క్షీణించిన ఆరోగ్యం
- సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స
- దీప్కు నిరవధిక దీక్ష ప్రారంభం

4

## శిశువుల కిడ్నాప్ ముఠా ఆటకట్టు



- నెలరోజుల పసికందును అమ్మేందుకు యత్నం
- వలపన్ని పట్టుకున్న పోలీసులు

2

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు



- ఎనిమిది మంది దుర్మరణం..
- 15 మందికి తీవ్ర గాయాలు
- అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్న ఫ్యాక్టరీ
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ

4



## స్కూల్ విద్యార్థినులకు వేదింపులు

- కాంట్రాక్ట్ టీచర్ల తొలగింపు

బాన్సువాడ మండలం కొత్తబాది మోడల్ స్కూల్‌లో విద్యార్థినులపై వేధింపులు కలకలం రేపాయి. ఆ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు కాంట్రాక్టు ఉపాధ్యాయులు తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని బాలికలు ఆరోపించడంతో విషయం వెలుగులోకి వచ్చింది.


2

# లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది

- జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ
- కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా
- ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి
- తెలంగాణలో లూటీ జరుగుతోంది
- మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది
- చాయ్ పే చర్చాను మరచిన రాహుల్
- బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు

3

ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు.





## బీజేపీ నేతల్లో విబేదాలు లేవు

2

- అందరం కలసి అధికారం కోసం కృషి చేస్తున్నాం
- బండి సంజయ్, ఈటెల మధ్య సయోధ్యకు యత్నం
- తెలంగాణలో అధికారం బీజేపీదేనన్న ఎంపీ లక్ష్మణ్

తెలంగాణ భాజపా నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని, అందరం కలసి అధికారం కోసం కృషి చేస్తున్నామని బిజెపి ఎంపి లక్ష్మణ్ అన్నారు. బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య ఉన్న విభేదాలపై ఆయన స్పందించారు. కీలక నేతల మధ్య విభేదాలపై అధిష్టానం దృష్టి సారించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ తో ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ భేటీ అయ్యారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ నిరసన



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 18 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని మరియు స్థానిక దర్గాను కాపాడాలని డిమాండ్ చేస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. 'డంపింగ్ యార్డ్ హటావో – దర్గా బచావో' అనే నినాదంతో ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా జేఏసి ఛైర్మెన్ అంబటి ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ, తాము శాంతియుతంగా దర్గా నుండి కలెక్టరేట్ వరకు 'చలో కలెక్టరేట్' ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అయితే, ఉదయం 5 గంటల నుంచే పోలీసులు తమ కార్యకర్తలను, స్థానిక ప్రజలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారని ఆయన ఆరోపించారు.

నాయకులు లేకపోయినప్పటికీ, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తాము ఎవరి ఆస్తులకు నష్టం కలిగించడం లేదని, శాంతియుతంగానే నిరసన తెలుపుతామని స్పష్టం చేస్తూ, తమకు సహకరించాలని పోలీసులను కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**సికే న్యూస్ మహబూబాబాద్ జిల్లా( పతినిధి :దుర్గం మురళి జులై 19:**నర్సంపేట నియోజకవర్గం దాసరపల్లి కి చెందిన మెరుగు శివకుమార్ అనారోగ్య రీత్యా మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన సంబంధిత బిల్లులను తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క గారికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సచివాలయంలో సంబంధిత పత్రాలు అందజేయగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు వాటిని పరిశీలించి అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1,75,000 విలువగల చెక్కు ను నేరుగా లబ్ధిదారునికి అందజేసిన
కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ రూఫ్ సింగ్
ఈ కార్యక్రమంలో
కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి
కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య
ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సీ సీ విజయ్
మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్
జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్
కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే ఉపేంద్ర చారి
కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి
కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రూ.16 లక్షల వ్యయంతో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన జగన్నాధపురం సర్పంచ్ తాళ్ళూరి స్వప్న మరియు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.

- ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని జగన్నాధపురంలో ఏర్పాటుచేసిన ఇందిరా డైరీ సీసీ రోడ్డు కొరకు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఇందిరా డెయిరీ వరకు రూ.16 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో జగన్నాధపురం గ్రామానికి అభివృద్ధి పనులు వరుసగా మంజూరవుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి నిధులు కేటాయించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరా డెయిరీకి ప్రతిరోజూ పాల సరఫరా చేసే రైతులు, పాల ఉత్పత్తిదారులు ఈ రహదారి నిర్మాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో బురద, గుంతల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు పూర్తిగా తొలగిపోవడంతో పాటు పాల రవాణా వేగవంతంగా, సురక్షితంగా సాగుతుందని తెలిపారు.ఈ రహదారి వల్ల రైతులు, పాల సేకరణ వాహనాలు, గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున,ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, తాళ్లూరి రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, పంచాయతీరాజ్ ఏఈ రఘు, గ్రామ వార్డు సభ్యులు తోటకూరి హరీష్, చిర్రా మల్లిక, కొత్తపెల్లి నరసమ్మ, గమిడి శీను, తన్నీరు రమా, కాశీమల శ్రావణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, చిర్ర సుబ్బయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రాల వెంకటేశ్వర్లు,గ్రామ కాంగ్రెస్ నాయకులు తోటకూరి సైదేశ్వర రావు,మండిపూడి కిషన్ రావు, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు తన్నీరు పుల్లారావు, గుడిపూడి నరసింహారావు, ముల్లంగి మురళి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సైదా, తదితరులు పాలుగోన్నారు.

## గంజాయి, మాదక ద్రవ్యాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలి -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని రంగాల్లో ఆసక్తి పెంపొందించుకోవాలి.



**సి కె న్యూస్ ప్రతినిధి** ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక రీజోనెన్స్ పాఠశాలలో విద్యార్థులకు గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సృజనాత్మక రంగాల్లో కూడా ఆసక్తి కనబరిచి తమ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు సక్రమంగా ఉండడానికి పిల్లల భవితవ్యం చదువుపై దృష్టి సారించేలా ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, మావల సీఐ బి.డి. ప్రేమ్ కుమార్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ స్థలంలో పరిశుభ్రత, మరియు వ్యర్థాల తొలగింపును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మరియు రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల నిర్వహించిన రైతు ఆశీర్వాద సభకు తమ వ్యవసాయ భూములను అందించి సభ విజయవంతానికి సహకరించిన అధికారులకు, రైతులకు, ప్రజలకు, రాష్ట్ర, జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులకు జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న -రమేష్. మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం సభ నిర్వహించిన పొలాల్లో మిగిలిన ప్లాస్టిక్, ఫ్లెక్సీలు, వ్యర్థాలు, ఇతర చెత్తను పూర్తిగా తొలగించేందుకు చింతకాని మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సిబ్బంది సమన్వయంతో విస్తృతంగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పొలాలు తిరిగి సాగుకు అనువుగా మారేలా వ్యర్థాలను తొలగించే చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు తమ పొలాలను అందించిన రైతుల సహకారం చిరస్మరణీయమని కొనియాడారు. రైతుల త్యాగాన్ని గౌరవిస్తూ, సభ అనంతరం పొలాలను యథాతథ స్థితికి తీసుకురావడం తమ బాధ్యతగా భావించి ఈ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో రైతులకు మేలు చేసే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో నిర్వహించిన ప్రతి కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో.. గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని పరిశుభ్రత పనుల్లో పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యాభివృద్ధి

- నాచారం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పేరెంట్-టీచర్ సమావేశం
- విద్యార్థులకు రూ.6 వేల విలువైన విద్యా సామగ్రి పంపిణీ




**సి కే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 18 2026:** ఏన్కూరు మండల పరిధిలోని నాచారం గ్రామం ప్రాథమిక పాఠశాల (కాలనీ)లో శనివారం పేరెంట్–టీచర్ సమావేశం (పీటీఎం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దాత గాదే శేషయ్య సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి సుమారు రూ.6 వేల విలువైన నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా నిర్వహించగా, ఆయన సేవాభావాన్ని అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ హతిరామ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజం సహకారం ఎంతో అవసరమని, గాదే శేషయ్య చేసిన సహాయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మేడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సేవ్యా నాయక్, ఉపాధ్యాయురాలు నాగ శిరీష, కాంప్లెక్స్ సీఆర్పీ కృష్ణ ప్రసాద్, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాల, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి**



**సి కే న్యూస్** గరిడేపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత సూర్యాపేట నూతన జిల్లా సృష్టికర్త సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు మండల కేంద్రంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డిఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో పాల్గొని 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యా విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసే తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ వెలుగులో నింపిన ఏకైక యుక్తి గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి గారు అన్నారు వారి సారథ్యంలో సూర్యాపేట జిల్లా అన్ని రంగాలుగా అభివృద్ధి చెందిందని హుజూర్నగర్ పరిసర గ్రామాలు అభివృద్ధి చెందాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ వీరశీరెడ్డి శంబిరెడ్డి కీత రామారావుసర్పంచులు బోధ సైదిరెడ్డి బొల్లెపల్లి రామనాథ బచ్చలకూరి శీను మాశెట్టి శ్రీహరి బొలిశెట్టిసుధీర్ మాజీ సర్పంచులు కర్నాటినాగిరెడ్డి కుసుమ వెంకటమ్మ వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెండెం ధనయ్య ప్రధానిసైదులు సతీష్ రెడ్డి దాసరి శీను వెంకట్ రాములు హేమ్లా నాయక్ సందీప్ నాయక్ నాగుల్ మీరా వెంకటేశ్వర్లు లింగయ్య వినోద్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భక్తులకు అన్నదానం చేసిన బిజెపి నాయకులు మఠం రిషికేష్ కుటుంబ సభ్యులు



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 18:**షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం షాద్నగర్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు మఠం రిషికేష్ కుటుంబ సభ్యులు దేవాలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన మఠం రిషికేష్ కుటుంబ సభ్యులను పూలమాలతో సన్మానించి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,మంచనపల్లి శేఖర్ గౌడ్,ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, మంచిరేవుల అశోక్, రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టాల పోచమ్మ ఆషాఢ మాస బోనాల జాతర పోస్టర్ ఆవిష్కరణ



**సి కే న్యూస్ :**బోథ్ పట్టణ కేంద్రంలోని పాత సినిమా టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన కొట్టాల పోచమ్మ ఆషాఢ మాస బోనాల జాతర పోస్టర్‌ను శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ మరియు ఆత్మ చైర్మన్ రాజు యాదవ్ హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆగస్టు 2వ తేదీ (ఆదివారం) న బోథ్ పట్టణంలో కొట్టాల పోచమ్మ ఆషాఢ మాస బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతరలో శివశక్తుల ఆధ్యాత్మిక నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, సంప్రదాయ బోనాల ఊరేగింపులు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు.

కావున బోథ్ పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# బావిజీపేట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ హామీ
- గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఆడే గజేందర్
- నిరుపేదలందరికీ 'ఇందిరమ్మ ఇళ్లు' వచ్చేలా చూస్తాం: ఆడే గజేందర్ భరోసా
- ఇచ్చోడ మండలం లో కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ విస్తృత పర్యటన
- బోథ్ నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది



సి కే న్యూస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పాలన గ్రామ గ్రామానికి చేరుతోందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ స్పష్టం చేశారు.

ఇచ్చోడ మండలంలోని బావిజీపేట్ గ్రామంలో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించి, స్థానిక ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా తమ నాయకుడు ఆడే గజేందర్‌కు గ్రామస్తులు, మహిళలు హారతులు పట్టి, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో బోథ్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గజేందర్ ప్రజలతో నేరుగా మాట్లాడారు

గ్రామ పర్యటనలో భాగంగా సిరిచెల్మ నుంచి బావిజీపేట్ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, గ్రామానికి త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని స్థానికులు ఆడే గజేందర్ దృష్టికి తెచ్చారు.

అట్లాగే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థకు మరమ్మత్తులు చేపట్టాలని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల కష్టాలను,సమస్యలను ఓపికగా విన్న ఆడే గజేందర్ గారు, రేవంత్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి నిరుపేదకూ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.

పోయిన విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన విధంగానే, రాబోయే రెండో విడతలో బావిజీపేట్ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు దక్కేలా తానే స్వయంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ఆడే గజేందర్ హామీ ఇచ్చారు.

రోడ్డు, త్రీ-ఫేజ్ కరెంట్, జజ రోడ్లు,డ్రైనేజీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

నియోజకవర్గ అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న గజేందర్ చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బావిజీపేట్ సర్పంచ్, పటేల్ అన్ను పటేల్ సిరిచెల్మ సర్పంచ్ కాల రవి, ఉప సర్పంచ్ అజీమ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి,నాయకులు లచ్చన్న, లక్ష్మణ్ , అసన్ అలీ , శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల విద్యుత్ బకాయిలను వెంటనే రద్దు చేయాలి.



గరేడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు గ్రామపంచాయతీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తును అందించాలి. ప్రభుత్వాన్ని కోరిన సర్పంచులు

ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామపంచాయతీలకు ఇటీవల విద్యుత్ శాఖ వారు లక్షల రూపాయల విద్యుత్ బకాయిలు చెల్లించాలని నోటీసులు పంపటం చాలా అన్యాయమని,ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీల విద్యుత్ బకాయిలను రద్దు చేయాలని సర్పంచ్ లు కడియాల పద్మ అప్పయ్య,కల్మల చెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని కోరారు.విద్యుత్ బకాయిలు రద్దు చేయాలని,అలాగే ఉచిత విద్యుత్తును గ్రామపంచాయతీలకు ఇవ్వాలని కోరుతూ,

మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు రాక గ్రామాలను అభివృద్ధి చేసుకోలేకపోతున్నామని,గ్రామంలోని అభివృద్ధి పరిస్థితి ఎక్కడికి వేసిన గొంగళి అక్కడ మాదిరిగానే ఉన్నదని, నిధులు లేక అల్లాడిపోతున్న గ్రామపంచాయతీలకు విద్యుత్ బకాయిల పేరుతో లక్షల రూపాయలు చెల్లించమంటే ఎక్కడి నుంచి తెచ్చి కట్టాలో అర్థం కాక అయోమయంలో ఉన్నామని వారు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని విద్యుత్ బకాయిలు రద్దుచేసి ఉచిత విద్యుత్తు నుంచి గ్రామపంచాయతీలను ఆదుకోవాలని వారు కోరారు

## సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన యువ సంగ్రామ సదస్సు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన యువ సంగ్రామ సదస్సు కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు,యువతతో మరియు రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ (ఖాయా) మాజీ చైర్మన్ డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ తో కలిసి గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు....

ఈ కార్యక్రమంలో పూడూరు రఘు నాయుడు,ఇద్దుం గోవిందు, రమేష్, రాము,హరిబాబు, పరుష, రవి, వినయ్,అంజి, వెంకటేష్, భాస్కర్, మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....

## హక రైతు సేవా సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలో మాచర్ల గ్రామంలో నందు లిహక ఫార్మర్ సర్వీస్ రైతు సేవా కేంద్రం నులిఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.

ఎమ్మెల్యేకి, షాప్ యజమాని రామకృష్ణ ,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...

ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు ఫర్టిలైజర్ అందజేశారు ...

ఈ కార్యక్రమంలో , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ మాజీ ఎంపీపీ విజయ్ , మాజీ సర్పంచ్ సిద్ది రామప్ప, జిల్లా సీనియర్ నాయకులు రామకృష్ణ రెడ్డి నాయకులు ఆలీ, గద్వాల తిమ్మప్ప, రాజుగౌడ్,అయ్యప్ప, రవి, గోవిందు, ఆనంద్, వినోద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల చదువుకున్న విద్యార్థిలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారు...

- ప్రతి ఒక విద్యార్థి ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి....
- పీయం శ్రీ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 48 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదులు, సైన్స్ లాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే .
- 10 లక్షల తో టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని రెవెన్యూ కాలనీ నందు పి ఎం సి ప్రభుత్వ అభ్యసన పాఠశాలలో 48 లక్షల వ్యయంతో నిర్మాణమైన అదనపు తరగతి గదిలో సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు....

ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు ..

అదనపు తరగతి గదులను సైన్స్ ల్యాబ్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది..

పాఠశాల అభివృద్ధి లో భాగంగా వాటర్ ఫిల్టర్ , డిజిటల్ క్లాస్ ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ నాయకుడు బండ్ల రాజశేఖర్ రెడ్డి దాత సహకారంతో అందజేస్తారని తెలిపారు..

ఎమ్మెల్యే మాట్లాడుతూ....

నేను కూడా ఈ పాఠశాల చదువుకున్న ఇప్పుడు ఈ పాఠశాలకు వచ్చిన నాటి రోజుల గుర్తుకొస్తాయి.

గ్రామీణ ప్రాంతం నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వం చదువుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలు చదివితే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాల దీటుగా ఉపాధ్యాయులు అందించడం జరుగుతుంది.

ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక విద్యార్థులు గల రాష్ట్రంలోని నాలుగు పాఠశాలలు గద్వాలలో ఉన్నాయి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ బాలుర ఉన్నంత పాఠశాల ప్రభుత్వ అభ్యున్నత పాఠశాల ధరూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకోవడం జరుగుతుంది ఇక్కడ చదువుకునే విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విష విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలపారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగాలలో అత్యున్నత స్థానాలలో ఉన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ చదువుకొని నేడు ఎమ్మెల్యేగా ఉన్నాను. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాల చదివించాలి ప్రభుత్వ పాఠశాలలు మంచి విద్యను అందజేయడం జరుగుతుంది. అని పేర్కొన్నారు.

మీరు కూడా మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదిగి మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మీ గ్రామానికి గద్వాల నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలుతీసుకురావాలని కోరారు

పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, సత్యారెడ్డి రమేష్ నాయుడు, కృష్ణయ్య సార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్, వేదవతి వెంకటేశ్వర రెడ్డి, రామలింగేశ్వర కాంప్లే, చంద్రశేఖర్, గోవిందు, జిల్లా డీసీసీ మెడికల్ హెల్త్ అధ్యక్షులు నర్సింగరావు, మాజీ కౌన్సిలర్ మురళి, నరహరి గౌడు,ఇసాక్, నాయకులు గోవిందు, వంట భాస్కర్ సుదర్శన్, ప్రవీణ్, లక్ష్మన్న, రిజ్వాన్, మోసిన్, ఇలియాజ్, మైలగడ్డ చంద్రశేఖర్ రంగారెడ్డి, నాగ శంకర్, శంకర్, గంట రమేష్, గీత రెడ్డి, నరసింహులు యాదవ్, నాగార్జున నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్..

- ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ సర్కార్
- యువత చేతుల్లోని రాష్ట్ర భవిష్యత్..
- యువతకు అండగా బిఆర్ఎస్ ..
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..
- భారీ సంఖ్యలో సరూర్ నగర్ లోని సంగ్రామా సదస్ కు తరలిన గులాబీ శ్రేణులు..

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 18 : ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు యువత సిద్ధం కావాలని, యువత చేతిలోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, యువతను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు శనివారం హైదరాబాద్ సరూర్ నగర్లో కేటీఆర్ ఆధ్వర్యంలో తలపెట్టిన యువ సంగ్రమ సదస్సుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.. ఇందులో బాగానే ముందుగా షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఆయన గులాబీ శ్రేణులతో కలిసి సదస్సు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులను, యువతను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలి అన్నారు.. యువత భవిష్యత్ కేసిఆర్, కేటీఆర్ చేతుల్లోనే కలదని, మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి చేసే వరకు యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు చేతకాని ప్రభుత్వంనకు ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సర్వదా సిద్ధమయ్యారన్నారు.. యువ సంగ్రామ సదస్సుకు తరలి వెళ్లేందుకు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, బుచ్చిగూడ వెంకట్ రెడ్డి భారీగా విచ్చేసిన పట్టణ కౌన్సిలర్లకు,సర్పంచులు,మాజీ ప్రజాపతినిధులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



## తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ మీటింగ్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని శనివారంఉదయం 10 గంటలకు పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి విద్యార్థిని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపుతూ, వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణ, పరిశుభ్రత, పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. తల్లిదండ్రులు కూడా పలు సూచనలు చేసి పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి మేడం, ఉపాధ్యాయులు ప్రీతం సార్, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు వేముల మాధవరావు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం






సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో, చింతకాని పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ సహకారంతో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.మల్లయ్యతో పాటు అధ్యాపకులు అయూబ్, కృష్ణార్జునరావు, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, రాంబాబు, నాగేశ్వరరావు,వీరాంజనేయులు, ఐలేశ్వర్, ఉష, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్‌కు ముందు ఉద్రిక్తత..

- తండాల్లో పోలీసుల హౌస్ అరెస్టులు
- డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాటం ఉధృతం
- పురుగుల మందు డబ్బాలతో మహిళల నిరసన
- భయపడొద్దు స్వచ్ఛందంగా తరలిరండి -
- పోరాట నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ప్రకటన



షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి జులై 18 : సిద్ధాపూర్ డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ చేపట్టిన 'చలో కలెక్టరేట్' కార్యక్రమానికి ముందు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు తండాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు తెల్లవారుజామున నుంచే తండాల్లో మోహరించి పలువురు నాయకులు, గ్రామస్థులను హౌస్ అరెస్ట్ చేయడానికి ప్రయత్నించారు. దీంతో స్థానికులు, మహిళలు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తత ఏర్పడింది. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట కమిటీ నాయకుడు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలు పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమానికి సిద్ధమయ్యారు. అయితే రాత్రి నుంచే పోలీసులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నాయకులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని శేఖర్ రెడ్డి ఆరోపించారు.

ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన వీడియో సందేశంలో, "నాయకులను అరెస్టు చేస్తే భయపడొద్దు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. డంపింగ్ యార్డ్ హటావో -- జేపీ దర్గా బచావో ఉద్యమాన్ని విజయవంతం చేద్దాం" అని పిలుపునిచ్చారు.

**పురుగుల మందు డబ్బాలతో మహిళల హెచ్చరిక**

డంపింగ్ యార్డు ఏర్పాటు ఆపకపోతే, తమ ఆందోళనను అణచివేస్తే ఆత్మహత్యలకు కూడా వెనుకాడబోమంటూ పలువురు మహిళలు చేతుల్లో పురుగుల మందు డబ్బాలు పట్టుకుని పోలీసుల ఎదుట నిరసన తెలిపారు. తమ గ్రామాల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడుకోవడానికే పోరాటం చేస్తున్నామని, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పీసీకే తండాలో ఉద్రిక్తత**

కొత్తూరు మండలం వైఎం తండా పంచాయతీ పరిధిలోని పీసీకే తండాలో శనివారం ఉదయం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా ప్రతిపాదించిన డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ గ్రామస్థులు చలో కలెక్టరేట్‌కు సిద్ధమవుతుండగా, పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు నాయకులు, గ్రామస్థులను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ చర్యను నిరసిస్తూ ఓ మహిళ పురుగుల మందు డబ్బాతో పోలీసుల ఎదుటకు రావడం అక్కడ కలకలం రేపింది. తమ గ్రామంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయవద్దని, ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూనే, తమ నిరసన హక్కును హరించవద్దని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

**ఉద్యమం కొనసాగుతుందన్న పోరాట కమిటీ**

డంపింగ్ యార్డు ఏర్పాటు పూర్తిగా ఉపసంహరించుకునే వరకు ఉద్యమం ఆగదని పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వారు ప్రకటించారు.

# ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్‌లో షాద్‌నగర్‌కు ప్రశంసలు..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను అభినందించిన ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జులై 18 : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే షాద్‌నగర్ నియోజకవర్గం ముందంజలో నిలవడంతో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ) నిర్వహించిన కార్యక్రమాలు, ూ×= ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ పురోగతి నివేదికను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీనాక్షి నటరాజన్‌కు అందజేశారు. నియోజక వర్గంలో చేపట్టిన కార్యాచరణ, డిజిటలైజేషన్ పురోగతిపై ఆమె సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

అలాగే, షాద్‌నగర్ నియోజకవర్గ సర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా పురుషోత్తం రెడ్డి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడాన్ని ప్రశంసిస్తూ, మీనాక్షి నటరాజన్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనను ప్రత్యేకంగా పరిచయం చేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తల సమన్వయంతో సర్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు వెల్లడించారు..

# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం....

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :
మహిళా సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ..

సిసి రోడ్డు, కొత్త వాటర్ బోర్, వ్యవసాయ గోదాము నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ...

ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండల పరిధిలో తుమ్మలపల్లి గ్రామం నందు సిసి రోడ్డు, నూతన వాటర్ బోర్డ్, మహిళా సమైక్య భవనం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యా...

సిసి రోడ్ నిర్మాణానికి మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించడం జరిగింది...

నూతన వాటర్ బోర్ కు ఎమ్మెల్యే గారు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేయడం జరిగింది .

అదేవిధంగా గట్టు మండల పరిధిలోని అంతంపల్లి గ్రామం నందు వ్యవసాయ గోదాం నిర్మాణానికి, మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు..
అంతంపల్లి గ్రామం నందు వ్యవసాయ గోదాము, మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే .

ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ....

గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో డ్రైనేజీ నిర్మాణంలో కావడం జరుగుతుంది.

గ్రామాలలోని మహిళా సంఘాలు సమావేశం చేసుకోవడానికి ఒక భవనం ఉండాలని ప్రభుత్వం ఆలోచించి మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సంఘాలు సమైక్య భవనాన్ని ఏర్పాటు



చేయడం జరుగుతుంది మహిళలు సమావేశం నిర్వహించుకోవడానికి ప్రతి గ్రామంలో 10 లక్షలతో మహిళా సమైక్య భవనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

అదేవిధంగా రైతులు పండించిన దాన్యమును నిలువ ఉంచుకోవడానికి వ్యవసాయ గోదాములను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా పండించిన ధాన్యము వానకు పంట మంచిది కొరకు పండించిన పంటను గోదాంలో నిల్వ ఉంచుకోడానికి ప్రభుత్వము గ్రామాలలో గోదాములను ఏర్పాటు చేయడం జరుగుతుంది రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేయడానికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, సర్పంచులు గోవిందమ్మ, శంకరమ్మ దానయ్య, జిల్లా సీనియర్ నాయకుడు రామకృష్ణారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు చెన్నారాయుడు, ఆంజనేయులు గౌడ్, నాయకులు రవి, లక్ష్మి రెడ్డి, నరసింహులు, జయరామ్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సి కె న్యూస్ ప్రతినిధిఈరోజు జెడ్ పి ఎస్ ఎస్ బజార్ హత్నూర్ 2025, 2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 557 మార్కులతో మొదటి టాపర్ గా నిలిచిన రబిడే త్రిష ఐ/గా సంతోష్ విద్యార్థినికి ఆర్ ప్రకాష్ (రిటైర్డ్ ) సోనాల గారు పూర్వ పాఠశాల ఉపాధ్యాయుడు తన వంతు చిరు ప్రోత్సాహ బహుమతిగా వెయ్యి రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె .భూమన్న గారిచే




అందజేయడం జరిగింది.

# సమాజంలో మహిళలు కూడా ఆర్థికంగా చెందాలి ....




కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం ...

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ....

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో దీచీూ శీటటఱవ కార్యాలయం నందు గ్రామీణ స్వయం ఉపాధి మహిళలకు శిక్షణ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు..

ఎమ్మెల్యే చేతులు మీదుగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

మహిళలు మాట్లాడుతూ ...

గద్వాల ప్రాంతంలో గ్రామీణ స్వయం ఉపాధి యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నెలరోజులపాటు శిక్షణ నిర్వహించారు టైలరింగ్ బ్యూటీ పార్లర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ ఇవ్వడం జరిగింది నెల రోజుల్లో ఏది సాధ్యం కాదు కాబట్టి మరికొన్ని రోజులు శిక్షణ ఇప్పించి మాకు నైపుణ్యత వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు దీని ద్వారా నేర్చుకున్న ద్వారా భవిష్యత్తులో ఆర్థికంగా ఎదిగే విధంగా మాకు ఉపాధి కల్పించే విధంగా శిక్షణ కల్పించాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వ నుండి వచ్చే సబ్సిడీ లో రుణాలలో మాకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు..

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

ప్రస్తుతం సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం జరుగుతుంది. ప్రభుత్వం కూడా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు మహిళా గ్రూప్ పొదుపు సంఘాలలో ఉండడం వల్ల వాటి నుంచి వచ్చే డబ్బులను చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని మహిళలు ఆర్థికంగా బోలోపితం చెందాలి అని అన్నారు.

గ్రామీణ ఉపాధి శిక్షణ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నెలరోజులు ఈ శిక్షణ ఏర్పాటు చేశారు దీనివల్ల మహిళలకు పూర్తి అవగాహన రాదు కాబట్టి మరోనెల రోజులు శిక్షణ ఏర్పాటు చేసి మహిళలు శిక్షణ పొంది ఎంబ్రాయిడింగ్, టైలరింగ్ బ్యూటీ పార్లర్ వాటిపై మంచి అవగాహన కల్పించి వారికి బతకడానికి సాధ్యమయ్యే విధంగా నైపుణ్యత ఉండాలి వారు భవిష్యత్తులో ఆర్థికంగా ఎదిగే విధంగా శిక్షణ పొంది విధంగా ఉండాలని తెలిపారు.

అదేవిధంగా గద్వాల ప్రాంతంలో ఏదైనా ఒక మహిళలకు సంబంధించిన వస్తువులపై పెద్ద మొత్తన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాలలో పలానా వస్తువు మహిళలకు లభిస్తుందని గద్వాల నుండి ఏదో ఎగుమతి దిగుమతి చేసే విధంగా వ్యాపారము పరిశ్రమను ఏర్పాటు చేయాలని వాటికి కావాల్సిన శిక్షణ మరియు ఆర్థికంగా ఏర్పాటు చేయడానికి నా వంతు కృషి చేస్తాం ప్రభుత్వం తరఫున కూడా కృషి చేసే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు.

ప్రస్తుతం ఒక కుటుంబం జీవనం సాగించాలంటే కనీస 30000 రూపాయలు కావాలి మగవారు ఆడవాళ్ళు ఇద్దరు కలిసి పనిచేసినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ....

గ్రామీణ ఉపాధి శిక్షణ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు మంచి సువర్ణ అవకాశం కల్పించడం జరిగింది.

ప్రతి ఒక్క మహిళలు శ్రద్ధగా నేర్చుకొని నేర్చుకున్న వాటిని ఆచరణలో పెట్టి మహిళా పొదుపు సంఘాల ద్వారా రుణాలను తీసుకొని వ్యాపారాలు చేసుకోవాలి. గతంలో ఎంబ్రాయిడింగ్ చేతి ద్వారా చేయడం జరిగేది ఇప్పుడు మిషన్ల ద్వారా ఎంబ్రాయిడింగ్, బ్లౌజ్ ఫాల్స్, చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు నేర్చుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు..

మున్సిపాలిటీ నుండి మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా ఎమ్మెల్యే గారికి సహకారంతో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, ూణవీ బ్యాంకర్ అధికారి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్, వేదవతి వెంకటేశ్వర రెడ్డి, రామలింగేశ్వర కాంమ్లే, చంద్రశేఖర్, గోవిందు, మాజీ కౌన్సిలర్ మురళి, నరహరి గౌడు,ఇసాక్, నాయకులు గోవిందు, వంట భాస్కర్ సుదర్శన్, ప్రవీణ్, రిజ్వాన్, మోసిన్, ఇలియాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు అనుమతి ఉంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారు?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాన్వాయి అడ్డుకున్న పోలీసులు
- షాద్ నగర్ నుంచి 400 వాహనాల్లో సంగ్రామం సభకు బయలుదేరిన ఎమ్మెల్సీ
- పోలీసులకు బిఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తోపులాట



షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 18
బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు వెళ్తున్న తన కాన్వాయిని పోలీసులు అడ్డుకోవడంపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు సభ నిర్వహణకు అనుమతి ఇచ్చినప్పటికీ, పోలీసులు తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రం నుంచి సుమారు 400 వాహనాలతో భారీ కాన్వాయిగా సభకు బయలుదేరిన నవీన్ రెడ్డి బృందాన్ని ఔటర్ గోల్కొండ సమీపంలో పోలీసులు నిలిపివేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. హైకోర్టు అనుమతి ఉన్న సభను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో తమను అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. పోలీసులు ముఖ్యమంత్రి పేరును ప్రస్తావిస్తూ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గోల్కొండ వద్ద జరిగిన తోపులాటలో పోలీసులను నిలదీసిన నవీన్ రెడ్డి, ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలు సరికావని అన్నారు.

తరువాత పోలీసులతో చర్చల అనంతరం తాను సరూర్‌నగర్‌లో జరుగుతున్న యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరినట్లు మీడియాకు తెలిపారు. అయినప్పటికీ కొందరు పోలీసులు తన వాహనాన్ని వెంబడిస్తున్నారని ఆరోపిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేస్తామని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆ హామీల అమలుపై ప్రశ్నించేందుకే బీఆర్ఎస్ ఈ సదస్సును నిర్వహిస్తోందన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు ప్రజాప్రతినిధులను నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా సంచరించే హక్కును కల్పించిందని గుర్తు చేస్తూ, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని నవీన్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# ఉద్యమకారులకు అండగా ఎల్లప్పుడూ ఉంటా..

- పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండండి
- అమరవీరుల స్థూపం ఆవిష్కరణను విజయవంతం చేయండి
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- తెలంగాణ తల్లి, షోయబుల్లా ఖాన్ విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేస్తా..
- షాద్ నగర్ టీయూజేఏసీ నేతలు టీజీ శ్రీనివాస్, పినపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలుసుకున్న ఉద్యమ కారులు
- ఉద్యమ నేతలతో ఎమ్మెల్యే శంకర్ కీలక చర్చలు



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 18 :**తెలంగాణ ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని, ఉద్యమకారుల కోసం ఎలాంటి సహాయానికైనా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తన సొంత నిధులతో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణను తెలంగాణ ఉద్యమకారులందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక (టీయూజేఏసీ) నాయకులు
గౌరవ అధ్యక్షుడు పినపాక ప్రభాకర్, అధ్యక్షుడు టిజి శ్రీనివాస్ నేతృత్వంలో ఆయా పార్టీలకు, సంఘాలకు, మీడియాకు చెందిన ఉద్యమకారులు
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అమరవీరుల స్థూపం నిర్మాణానికి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారుల త్యాగాలను గౌరవిస్తూ తన సొంత నిధులతో అమరవీరుల స్థూపాన్ని నిర్మించడం ద్వారా ఉద్యమంపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా టీయూజేఏసీ నాయకులు మాట్లాడుతూ, ధ్వంసమైన తెలుగుతల్లి విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ రైతాంగ పోరాటంలో కలాన్ని గన్నుగా మార్చి పోరాడిన మహనీయుడు షోయబుల్లా ఖాన్ విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించేలా కృషి చేస్తానన్నారు. ఉద్యమకారులు ఏ సమస్యతో వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం పూర్తయిన వెంటనే టీయూజేఏసీ నాయకులు కోరిన మేరకు తెలంగాణ తల్లి మరియు షోయబుల్లా ఖాన్ విగ్రహాలను కూడా తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

రేపు జరిగే అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ సలహాదారులు వంగూరి గంగిరెడ్డి, ఎండి ఖాజా ఫాషా (కేపీ), పంది వెంకట్రాంరెడ్డి, లట్టుపల్లి మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పినపాక ప్రభాకర్, అధ్యక్షుడు టీజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనుముల శ్రీధర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు జాంగారి రవి, బుద్దల జంగయ్య, అదెట్ల రాజు, కోశాధికారి కొండోజు వంశీకృష్ణ, నాయకులు బిశ్వా కృష్ణయ్య, ఎన్. రతన్ నాయక్, మూల జనార్దన్, కరుణాకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు..

# ఎల్ నీ నో పరిస్థితుల, ప్రభావమతో, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**జులై 18 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పట్టణ కేంద్రంలోని రైతు వేదిక ద్వారా రైతులకు అవగాహన సదస్సు, నిర్వహించారు, మంత్రివర్యులు మెదక్ జిల్లా ఇంచార్జ్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఎల్ నీ నో పరిస్థితుల ప్రభావమతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలం వరి పంట వేయకుండా జాగ్రత్త పాటించాలి, వీలైనంతవరకు మక్కాజొన్న సజ్జలు,రాగులు,జొన్నలు సన్ ఫ్లవర్, పంటలు వేసుకుని మనని మనం కాపాడుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు మెదక్ ఇన్చార్జ్ వివేక్ వెంకటస్వామి,మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో బావయ్య, డి ఏ ఓ వినయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ హేమ భార్గవి, చేగుంట ఎమ్మార్వో బాల లక్ష్మి, ఎంపీడీవో చిన్నారెడ్డి, చేగుంట ఏఎంసీ చైర్మన్ వెంగళరావు, చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, పిఎసిఎస్ చైర్మన్ పరమేష్, బాగులు వ్యవసాయ అధికారి హరిప్రసాద్,ఉప సర్పంచ్ రఫీ, మండల అధ్యక్షులు వడ్ల నవీన్, డైరెక్టర్లు ముజామిల్, స్టాలిన్ నర్సింలు, ఆంజనేయులు, బాల్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామంపేట సీఐ, సైదా, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా నాయకులు, మండల నాయకులు, రైతు సంఘాలు, రైతులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# సమాజంలో మహిళలు కూడా ఆర్థికంగా చెందాలి ....

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం ...



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ...

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో దీూచీూ శీటటఅఎవ కార్యాలయం నందు గ్రామీణ స్వయం ఉపాధి మహిళలకు శిక్షణ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు..

ఎమ్మెల్యే చేతులు మీదుగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

మహిళలు మాట్లాడుతూ ...

గద్వాల ప్రాంతంలో గ్రామీణ స్వయం ఉపాధి యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నెలరోజులపాటు శిక్షణ నిర్వహించారు టైలరింగ్ బ్యూటీ పార్లర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ ఇవ్వడం జరిగింది నెల రోజుల్లో ఏది సాధ్యం కాదు కాబట్టి మరికొన్ని రోజులు శిక్షణ ఇప్పించి మాకు నైపుణ్యత వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు దీని ద్వారా నేర్చుకున్న ద్వారా భవిష్యత్తులో ఆర్థికంగా ఎదిగే విధంగా మాకు ఉపాధి కల్పించే విధంగా శిక్షణ కల్పించాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వ నుండి వచ్చే సబ్సిడీ లో రుణాలలో మాకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు..

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

ప్రస్తుతం సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం జరుగుతుంది. ప్రభుత్వం కూడా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు మహిళా గ్రూప్ పొదుపు సంఘాలలో ఉండడం వల్ల వాటి నుంచి వచ్చే డబ్బులను చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని మహిళలు ఆర్థికంగా బోలోపితం చెందాలి అని అన్నారు.

గ్రామీణ ఉపాధి శిక్షణ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నెలరోజులు ఈ శిక్షణ ఏర్పాటు చేశారు దీనివల్ల మహిళలకు పూర్తి అవగాహన రాదు కాబట్టి మరోనెల రోజులు శిక్షణ ఏర్పాటు చేసి మహిళలు శిక్షణ పొంది ఎంబ్రాయిడింగ్, టైలరింగ్ బ్యూటీ పార్లర్ వాటిపై మంచి అవగాహన కల్పించి వారికి బతకడానికి సాధ్యమయ్యే విధంగా నైపుణ్యత ఉండాలి వారు భవిష్యత్తులో ఆర్థికంగా ఎదిగే విధంగా శిక్షణ పొంది విధంగా ఉండాలని తెలిపారు.

అదేవిధంగా గద్వాల ప్రాంతంలో ఏదైనా ఒక మహిళలకు సంబంధించిన వస్తువులపై పెద్ద మొత్తన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాలలో పలానా వస్తువు మహిళలకు లభిస్తుందని గద్వాల నుండి ఏదో ఎగుమతి దిగుమతి చేసే విధంగా వ్యాపారము పరిశ్రమను ఏర్పాటు చేయాలని వాటికి కావాల్సిన శిక్షణ మరియు ఆర్థికంగా ఏర్పాటు చేయడానికి నా వంతు కృషి చేస్తాం ప్రభుత్వం తరపున కూడా కృషి చేసే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు.

ప్రస్తుతం ఒక కుటుంబం జీవనం సాగించాలంటే కనీస 30000 రూపాయలు కావాలి మగవారు ఆడవాళ్ళు ఇద్దరు కలిసి పనిచేసినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ....

గ్రామీణ ఉపాధి శిక్షణ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు మంచి సువర్ణ అవకాశం కల్పించడం జరిగింది.

ప్రతి ఒక్క మహిళలు శ్రద్ధగా నేర్చుకొని నేర్చుకున్న వాటిని ఆచరణలో పెట్టి మహిళా పొదుపు సంఘాల ద్వారా రుణాలను తీసుకొని వ్యాపారాలు చేసుకోవాలి. గతంలో ఎంబ్రాయిడింగ్ చేతి ద్వారా చేయడం జరిగేది ఇప్పుడు మిషన్ల ద్వారా ఎంబ్రాయిడింగ్, బ్లౌజ్ ఫాల్స్, చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు నేర్చుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు..

మున్సిపాలిటీ నుండి మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా ఎమ్మెల్యే గారికి సహకారంతో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, ాణవీ బ్యాంకర్ అధికారి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్, వేదవతి వెంకటేశ్వర రెడ్డి, రామలింగేశ్వర కాంమ్లే, చంద్రశేఖర్, గోవిందు, మాజీ కౌన్సిలర్ మురళి, నరహరి గౌడు,ఇసాక్, నాయకులు గోవిందు, వంట భాస్కర్ సుదర్శన్, ప్రవీణ్, రిజ్వాన్, మోసిన్, ఇలియాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'పోలీసులు మీకోసం' కార్యక్రమంతో గ్రామాల్లో పోలీసు-ప్రజల అనుబంధం మరింత బలోపేతం -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సి కె న్యూస్ ప్రతినిధి**

20 సీసీటీవీ కెమెరాల ప్రారంభం.
గంజాయి, మాదకద్రవ్యాలపై యుద్ధం చేయాలి -- గంజాయి పండించిన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేసేలా సిఫార్సు.
20 మంది వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.
మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు ప్రదానం
పాల్గొన్న 500 మంది గ్రామ ప్రజలు, యువత .



ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, గ్రామాల్లో ప్రజలతో పోలీసు సత్సంబంధాలను బలోపేతం చేయడం, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా శనివారం సోనాల మండలం గుర్రాల తాండ గ్రామంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఎస్పీతో పాటు పోలీసు అధికారులకు గ్రామ మహిళలు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 20 సీసీటీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ప్రతి గ్రామం సీసీటీవీ నిఘాలో ఉంటే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, నేరస్తులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని తెలిపారు. గ్రామ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలు, యువతకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గంజాయి పండించడం, నిల్వ చేయడం, రవాణా చేయడం, విక్రయించడం, సేవించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని పేర్కొంటూ, అలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి పండించే వ్యక్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా సంబంధిత శాఖలకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నా, మాదకద్రవ్యాల వ్యాపారం నిర్వహిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత అవసరమని, గంజాయి రహిత సమాజ నిర్మాణమే జిల్లా పోలీసుల లక్ష్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. గంజాయికి బానిసైన విద్యార్థులకు డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించి తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా 20 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. బాలబాలికలను సమానంగా చూస్తూ ఉన్నత విద్య అందించాలని, బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని పిలుపునిచ్చారు. అంతర్రాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉన్న గ్రామం కావడంతో రాత్రి వేళల్లో పశువుల దొంగతనాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, జూదం, అక్రమ మద్యం, గంజాయి, ఇతర నేరాలకు అవకాశం ఇవ్వకుండా గ్రామ పెద్దలు, యువత పోలీసులతో కలిసి పనిచేయాలని కోరారు. గుర్రాల తాండ గ్రామం జిల్లాకు ఆదర్శ గ్రామంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రెండు రోజుల మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు జిల్లా ఎస్పీ నగదు బహుమతులు, ట్రోఫీలు, మెడల్స్ అందజేసి అభినందించారు.

**విజేతలు :**

ప్రథమ బహుమతి: జీడిపల్లి గ్రామ జట్టు -- రూ.5,000 నగదు బహుమతి, ట్రోఫీ

ద్వితీయ బహుమతి: బోథ్-ూా జట్టు -- రూ.3,000 నగదు బహుమతి, ట్రోఫీ

తృతీయ బహుమతి: బోథ్-దీ జట్టు -- రూ.2,000 నగదు బహుమతి, ట్రోఫీ

అలాగే టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన బోథ్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, పీఈటీలు, నిర్వాహకులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి. గురుస్వామి, ఎస్ఐ వి. పురుషోత్తం, గుర్రాల తాండ సర్పంచ్ దినేష్, ఘనపూర్ సర్పంచ్ ఎం. రమాదేవి, గ్రామ నాయక్ తులసిరామ్ నాయక్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతతో పాటు సుమారు 500 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి,**

**జులై 18 (సీ కే న్యూస్) చేగుంట**

విద్యార్థులకు షూరిఫై బ్యాగ్స్ బౌకరణ
చేగుంటకు త్వరలోనే డిగ్రీ కళాశాల మంజూరు

చేగుంట కేంద్రంలోని పిఎం శ్రీ ప్రభుత్వ పాఠశాల లో 'షూరిఫై ఇండియా సంకల్ప్ ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ కిట్ బ్యాగులు పంపిణీ చేసారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వర్యులు మెదక్ జిల్లా ఇన్చార్జ్ గడ్డం వివేక్ వెంకటస్వామి,వారికి చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ శాలువాతో ఘనంగా సత్కరించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.., ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇక్కడి పాఠశాలలు ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా రంగంలో సేవలందించడం ప్రతి టీచర్ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కోరినట్లుగా, చేగుంట ప్రాంత విద్యార్థుల ఉన్నత చదువుల కోసం త్వరలోనే ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మంజూరు చేస్తామని మంత్రి బహిరంగంగా హామీ ఇచ్చారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

?కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పేద ప్రజలందరికీ ఉన్నత విద్య అందాలనేది తన తండ్రి, మాజీ శాసనసభ్యులు చెరుకు ముత్తం రెడ్డి ఆశయమని ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. డిగ్రీ కాలేజీ నిర్మాణానికి చేగుంటలో ఒక ఎకరం స్థలం సిద్ధంగా ఉందని, ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే వచ్చే ఏడాది నుంచే క్లాసులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. షూరిఫై ఇండియా ఆపరేషన్స్ హెడ్ రామకృష్ణ మాట్లాడుతూ.. తమ సంస్థ సీఎస్ఆర్ ప్రోగ్రామ్ కింద, సంస్థ సభ్యుడు తొడుపునూరి విజయ్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల వేదికపైనే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నిలబడి మాట్లాడటం తనకు ఎంతో గర్వాన్ని ఇచ్చిందని తాడేపు వెంగళరావు భావోద్వేగంగా పేర్కొంటూ, స్కూల్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎంఈఓ నీరజ, టీచర్స్, షూరిఫై డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# "వర్షాలు తక్కువ.. రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి"

**మంత్రి వివేక్, మెదక్ కలెక్టర్**

**శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు విధానాలు మార్చుకోవాలి**

**జులై 18 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, జిల్లాలో ఎల్ నినో వ్యవసాయ శాఖ అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం

తెలంగాణ రాష్ట్ర, మంత్రివర్యులు కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

ఎల్ నినో (జూా చీ×చీూ) వాతావరణ పరిస్థితులు ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న మేరకు ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు చేయకుండా, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలి. అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

అన్నారు.

శనివారం మెదక్ నియోజకవర్గ పరిధిలోని చేగుంట మండలంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా స్థానిక రైతు వేదికలో ఎల్ నినో (జూా చీ×చీూ) వ్యవసాయ శాఖ అవగాహన సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అనుకున్నంత వర్షపాత నమోదు కాలేదని భూగర్భ జలాలు వరి పంటకు అనుకూలంగా లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి ఎల్ నినో ప్రభావం ఉంటుందని రైతులకు విస్తృత ప్రచారం కల్పించిందన్నారు.

అవగాహన లేమితో వరి పంటను పండిస్తున్నారని ఇప్పటికైనా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలన్నారు.

అంతకుముందు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలంటే వారికున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు

కోతులు బెడద ఎక్కువగా ఉందని, ఆరుతడి పంటలపై సబ్సిడీ విషయంలో సానుకూల దృష్టితో వ్యవహరించాలని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా రైతులు

సమావేశ వేదికగా తమ వాదనలను మంత్రివర్యులకు విన్నవించారు.

జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ..

వరి వద్దు ప్రత్యామ్నాయ పంటలే ముద్దు అని నినాదంతో జిల్లాలో రైతులకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని ఇప్పటికే అనేక సదస్సులలో రైతులకు చెప్పడం జరిగిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆదేశించిన మేరకు జిల్లాలోని అన్ని రైతు కేన్ వేదికలలో ఎల్ నేను అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, జిల్లా, ఎమ్మార్వో బాలలక్ష్మి, ఎంపీడీవో చెన్నారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు, రైతు సంఘాలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి... సర్పంచ్ పర్చ రామచంద్రరావు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పర్చా రామచంద్రరావు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు , ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. మెన్ ప్రకారం ఆకుకూరలు కూరగాయలు అందించాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలని కోరారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ మెంబర్ శ్యమకూరి రామారావు పాల్గొన్నారు..ం

# మురికి కాలువల నిర్మాణాన్ని ప్రారంభించిన,

- దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి






**జులై 18 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో 10 లక్షల నిధులతో మంజూరైన మురికి కాలువల నిర్మాణాన్ని కోసం చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ తో కలిసి పనులు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్, డీసీసీ జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్,ఎఎంసి డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు,మొజామిల్, దొంతి రెడ్డి బాల్ రెడ్డి,అన్నం ఆంజనేయులు,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్,మహేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి,పుర్ర ఆగం,సంద్రుగు శ్రీకాంత్, కౌంశెట్టి సతీష్ నలీల్,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 20 నా ప్రజా వాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**(సీ కే న్యూస్)**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీన తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉమ్మడి జిల్లా స్థాయి కీలక సమీక్షా సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, ఈ నెల 20వ తేదీన జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

అయితే, ఈ నెల 27వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా ప్రతి సోమవారం కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన మాచర్ల చేనేత సహకార సంఘం డైరెక్టర్లు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని వారి క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన గట్టు మండలం మాచర్ల చేనేత సహకార సంఘం డైరెక్టర్లు అంపన్న లక్ష్మీనారాయణ నరసింహులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేర్సాల్సిన బాధ్యత మీపై ఉందని గవర్నమెంట్ చేనేత కార్మికుల సంక్షేమం కొరకు చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు కట్టుబడి ఉందని గద్వాల నియోజకవర్గంలో ఉన్న చేనేత కార్మికులకు నా వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో మాచర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు గౌడ్ అలీ సిద్దు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ ఆనంద్ వీరన్న చేనేత కార్మికులు కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# నియోజకవర్గ లో ఉన్న అన్ని గ్రామాల యువకులతో కలిసి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు**

**హుజూర్నగర్ సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల యువకులతో కలిసి మాజీ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత సూర్యాపేట జిల్లా సృష్టికర్త అపర భగీరథుడు జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా హుజూర్నగర్ లో ఉన్న కనకదుర్గ కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరిగింది . నివేజి క వర్గ నాయకులు పిలుట్ల రఘు తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక ఉద్యమాలు చేసి అపర్ణ కృషిచేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని యువకులతో కలిసి అన్ని గ్రామాల యువకులకు క్రికెట్ కిట్లు అందజేశారు జగదీశ్వర్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు పని చేస్తానని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నాకు దైవ సమానులు అని వారి అడుగుజాడల్లో నడిచి అభివృద్ధి ధ్యేయంగా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని పిల్లుట్ల రఘు అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనుగారిన వర్గాల నుంచి ఒక బీసీ సామాజిక వర్గం నుంచి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో పార్టీ లో చేరటం జరిగిందని అభివృద్ధి కొరకు సేవా కార్యక్రమాలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీని నివేజిక వర్గంలో ముందు వరుసలో ఉంచుతానని వారు అన్నారు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కేసీఆర్ కేటీఆర్ ఆదేశాలతో జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి నిరంతరం పనిచేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మలిదశ ఉద్యమకారులు భూక్య నగేష్ రాథోడ్ మాజీ జడ్పిటిసి బానోతు జగన్ నాయక్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ కృష్ణంరాజు సింగిల్ విండో మాజీచైర్మన్ వీరం రెడ్డి శశీబిరెడ్డి వెంకటరమణారెడ్డి పచ్చిపాల ఉపేందర్ దొడ్డ నరసింహారావు ములకలపల్లి రాంబాబు హేమ్లా నాయక్ సందీప్ నాయక్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు




# మహా రక్తదాన శిబిరానికి ఆహ్వానం.

- వేదిక. మత్కేపల్లి హైస్కూల్
- నేడు ఆదివారం 19 .07 .2026
- ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల ప్రజలకు, గ్రామస్తులకు, యువతకు హృదయపూర్వక విజ్ఞప్తి.

తలసేమియా (ఙష్టుశ్రీఖంంవఎఱు) అనే ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న ఎందరో చిన్నారులు ప్రతి నెలా రక్తం కోసం ఎదురుచూస్తున్నారు. వారి జీవితాన్ని నిలబెట్టేది మనం చేసే ఒక చిన్న సహాయం---రక్తదానం.

మీరు ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం... ఒక చిన్నారి ముఖంపై చిరునవ్వు, ఒక కుటుంబానికి కొత్త ఆశ, ఒక ప్రాణానికి పునర్జన్మ."

ఈ మహోన్నత లక్ష్యంతో మత్కేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి కంచం ద్రౌపది కోటేశ్వరరావు నాయకత్వంలో, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో జూలై 19 ఆదివారం మత్కేపల్లి హైస్కూల్లో మహా రక్తదాన శిబిరం నిర్వహించబడుతోంది.లి

ఒక రక్తదానం ద్వారా మూడు ప్రాణాల వరకు కాపాడే అవకాశం ఉంటుంది.

శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

ఆరోగ్య పరీక్ష కూడా ఉచితంగా జరుగుతుంది.

సమాజానికి మీరు అందించే అత్యంత విలువైన సేవ ఇదే.

మనం కేవలం ఒక్క గంట సమయం కేటాయిస్తే, ఒక చిన్నారి జీవితంలో ఎన్నో సంవత్సరాల ఆనందాన్ని నింపగలం.

# పాతర్లపాడు లో కొనసాగుతున్న సర్ ప్రక్రియ....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం లొ కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబిత సవరణ( సర్ )ప్రక్రియ ను సీపీఎం సిపిఐ బీఎస్పీ తెరాస నాయకులు పరిశీలించారు.. ఈ సందర్బంగా బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ ఓ ) నిర్వహిస్తున్న దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల వివరాల పరిశీలన,కొత్త ఓటర్ల నమోదు,మార్పులు, చేర్పులు,తొలిగింపుల ప్రక్రియ ను గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఈ సందర్బంగా లిఉప సర్పంచ్ దారెల్లి సురేష్ గారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును చుసుకోవాలని, ఇప్పటికే ఉన్న ఓటర్లు తమ వివరాలను ఒకసారి తప్పకుండ పరిశీలించుకోవాలని సూచించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణశీగా పారదర్శికంగా సర్ ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,బూత్ లెవెల్ ఏజెంట్స్, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# డాక్టర్ మురళీ మోహన్ సామాజిక వైద్య సేవలు అజరామరం.

**రాజనాథ్ సింగ్, భారత రక్షణ శాఖ మంత్రి.**




**సికె న్యూస్ ప్రతినిధి** డాక్టర్ మురళీ మోహన్ సామాజిక వైద్య సేవలు అజరామరం అని భారత రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ అన్నారు. శనివారం ఉదయం ఢిల్లీ మహా నగరం లో సిజిఒ కాంప్లెక్స్, సన్ సద్ మార్గ్ న్యూ ఢిల్లీ లోని కానిస్టట్యూషన్ క్లబ్ లో భారత జాతీయ వైద్యుల సంఘం జాతీయ వైద్యుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మురళీ మోహన్ కు ప్రతిష్టాత్మక కమ్యూనిటీ సర్వీస్ అవార్డు విభాగంలో అవార్డు ను అంద జేశారు. ఈ సందర్భంగా రాజనాథ్ సింగ్ మాట్లాడుతూ డాక్టర్ మురళీ మోహన్ సామాజిక వైద్య సేవలు మరువలేనివి అని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మయాంక్ భాయ్ జె. నాయక్, ఈ కార్యక్రమానికి ఐఎం ఎ అధ్యక్షులు డా. అనిల్ జె. నాయక్ అధ్యక్షత వహించారు, డాక్టర్ దిలీప్ బన్సాలియా డాక్టర్ సరాసరి దత్తా, పియూష్ జైన్ తదితరులు పాల్గొని మాట్లాడారు.
డాక్టర్ మురళీ మోహన్ మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న సేవలు గుర్తించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

# గౌరీ పరమేశ్వరుల ఉంజల్ సేవ.





**అనకాపల్లి, సికె న్యూస్ ప్రతినిధి జులై 18:**గౌరీ పంచాయతన దేవస్థానం నందు, గౌరీ పరమేశ్వరుల 218 వ ఉంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్యనారాయణ శాస్త్రి, వేదవిదు లైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని భక్తి బృందం సభ్యులు, దాడి శ్రీనివాసరావు మోహిని, బుద్ధ వెంకటరావు జయలక్ష్మి, శరగడం బాల రామేశ్వర రావు, వెంకట పద్మ, ఆళ్ల శ్రీనివాసరావు భారతి, ఉల్లికొండ అప్పలరాజు వరలక్ష్మి
పాల్గొన్నారు. గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంటకోట సుజాత కోలాట సంస్థ స్థాపించి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శ్రీ గౌరీ సేవా సంఘం పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీ బీశెట్టి వెంకటసత్యవతి విష్ణుమూర్తి దంపతులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరీ గీత మహిళా మండలి, సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, గురు పరమేశ్వరి ధ్యాన దాయిని, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్,, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## వారాహిదేవిగా ధర్శనం ఇచ్చిన శతకం పట్టు కనకదుర్గ.

**అనకాపల్లి, సికె న్యూస్ ప్రతినిధి:** గవరపాలెం శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయములో అష్టమి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కె హరినారాయణ, ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం మొదట ఆదివారం సందర్భంగా కనకదుర్గ అమ్మవారిని వారాహి దేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాహకులు కాండ్రేగుల



నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, మరిదిమాంబ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి ప్రజాటెంట్ హౌస్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి

**ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం ఆపాలి**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల పక్షాన నిలవాలి**

**బీజేపీ యువమోర్చా నాయకులు గట్టు శివలింగం**

**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 18:**సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని షాద్‌నగర్ బీజేపీ యువమోర్చా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా పశు సంరక్షణకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది ఈ నిర్ణయం అమలైతే పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూసేకరణ సమయంలో ప్రజలకు ఫుడ్ ప్రాసెసింగ్ ఐటీ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి భూములు తీసుకున్నారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే భూములను డంపింగ్ యార్డ్ కోసం వినియోగించాలనే నిర్ణయం తీసుకోవడం సరైన విధానం కాదని బీజేపీ యువమోర్చా నాయకులు గట్టు శివలింగం విమర్శించారు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలపై స్పందించాలని వారు డిమాండ్ చేశారు సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజల పక్షాన నిలిచి ఉద్యమించాలని కోరారు ప్రజల ప్రయోజనాలను కాపాడలేని పరిస్థితి ఉంటే ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేసి ప్రజలతో కలిసి పోరాడాలని బీజేపీ యువమోర్చా నాయకులు ఘాటుగా వ్యాఖ్యానించారు ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు వారి జీవితాలను ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదు ప్రభుత్వం మంచి చేయకపోయినా పర్వాలేదు కనీసం ప్రజలు ప్రశాంతంగా జీవించే హక్కును కాపాడాలి ప్రజల జీవితాలతో చెలగాటమాడే నిర్ణయాలను వెంటనే నిలిపివేయాలి అని వారు అన్నారు డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని సంబంధిత జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే కాంగ్రెస్ పార్టీకి షాద్నగర్ నియోజకవర్గం లో ప్రజా వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజల సమస్యపై స్పందించకుండా మౌనం వహిస్తే భవిష్యత్తులో రాజకీయంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ముందుకు సాగితే బీజేపీ యువమోర్చా ఊరుకోదని స్పష్టం చేశారు సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అవసరమైతే షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని బీజేపీ యువమోర్చా తరపున హెచ్చరించారు...



# విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలి.

**మెగా పేరెంట్స్ మీటింగ్ ని విజయవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి సికె న్యూస్ ప్రతినిధి**పాఠశాలల పురోగతి విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయలదేనని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఎంఈఓ లతో నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సేవలు అందిం'చాలని సూచించారు. అలాగే జూలై 24న జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ ను ప్రతి పాఠశాలలో విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసారి మెగా పేరెంట్స్ మీటింగ్ కు తల్లిదండ్రులిద్దరినీ ఆహ్వానించాలని చెప్పారు. ఈ మెగా పేరెంట్ మీటింగ్స్ కి దాతలు ఎవరైనా ఉంటే ఆహ్వానించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండే విధంగా విద్యార్థులను తీర్చేదిద్దాలని, ఆ బాధ్యత అందరి ఉపాధ్యాయులుపైన ఉందని, కావున విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిని తీర్చిదిద్దాలని కోరారు.గత సంవత్సరం ఎస్ ఎస్ సి మరియు ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించినందుకు గాను




ఉపాధ్యాయులందరినీ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడ వినోద్ బాబు అప్పారావు, నర్సీపట్నం మండలం విద్యాశాఖాధికారులు తలుపులు నాగేంద్ర మరియు 7మండలాల మండల విద్యాశాఖాధికారులు మరియు డివిజన్ లోని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం.

**కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**

**విశాఖపట్నం జూలై 18 సికె న్యూస్ ప్రతినిధి**జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గంజాయి రవాణా మార్గాలపై నిఘాను పెంచడంతో పాటు, విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశంలో మాదకద్రవ్యాల నియంత్రణ చర్యలను ఆయన సమీక్షించారు.ఒడిశా నుంచి విజయనగరం సరిహద్దుల మీదుగా జిల్లాలోకి గంజాయి తరలించే మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్లు, చెక్‌పోస్టులు, ఇతర రవాణా మార్గాల్లో పోలీసు, జీఆర్పీ, ఆర్పీఎఫ్, ఆర్టీసీ శాఖలు సమన్వయంతో సంయుక్త తనిఖీలు నిర్వహించాలని సూచించారు. డ్రోన్లు, సీసీ కెమెరాలు, నైట్ విజన్ పరికరాలు, స్నిఫర్ డాగ్స్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు. సముద్ర మార్గం ద్వారా సింథటిక్ డ్రగ్స్, కొకైన్ వంటి మాదకద్రవ్యాలు జిల్లాలోకి రాకుండా విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టు పరిధిలో కస్టమ్స్, కోస్ట్‌గార్డ్, పోర్టు, పోలీసు శాఖలు సమన్వయంతో ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్ అక్రమ రవాణా వెనుక ఉన్న లింకేజీలను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని డీ-అడిక్షన్, కౌన్సెలింగ్, రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీహెచ్, గ్రీన్స్ వ్యాలీ తదితర కేంద్రాల్లో



అందుతున్న సేవలను అవసరమైన వారికి అందేలా చూడాలన్నారు. విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాల సమీపంలో బహిరంగంగా మద్యం సేవించకుండా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు, ఎన్‌సీబీ, కోస్ట్‌గార్డ్, కస్టమ్స్, పోర్టు, రైల్వే, ఆర్టీసీ, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ 2026 జూన్ వరకు 117 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 223 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 617.29 కిలోల గంజాయి, 10.83 గ్రాముల ఎండీఎంఏ, 3.2 లీటర్ల హాషిష్ ఆయిల్, మూడు ఎల్ఎస్‌డీ బ్లాట్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. తరచూ మాదకద్రవ్యాల నేరాలకు పాల్పడుతున్న వారిపై 837 డ్రగ్ ఆఫెండర్ షీట్లు తెరిచినట్లు చెప్పారు. డ్రగ్ ట్రాఫికర్ల ఆర్థిక లావాదేవీలు, ఆస్తులపై 26 కేసుల్లో ఆర్థిక దర్యాప్తు కొనసాగుతోందన్నారు. 'ఆపరేషన్ వజ్ర ప్రహర్'లో భాగంగా డ్రగ్స్ హాట్‌స్పాట్లలో ప్రత్యేక తనిఖీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలో డ్రోన్లతో నిఘా కొనసాగుతోందని, సీసీ కెమెరాలు, స్నిఫర్ డాగ్స్ వినియోగాన్ని మరింత విస్తరిస్తున్నట్లు చెప్పారు.
సమావేశంలో డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, ఈగల్ అదనపు ఎస్పీ చుక్కా శ్రీనివాస్, సీఐ కళ్యాణి, ఇతర పోలీసు అధికారులు, నార్కోటిక్స్, కోస్ట్‌గార్డ్, కస్టమ్స్, విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టు, ఆర్టీసీ, కేజీహెచ్, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.